మహాభారత యుద్ధకాలనిర్ణయము

[పండిత పెండ్యాల వేంకట సుబ్రహ్మణ్య శాస్త్రిగారు.]

ప్రదీపుని కాలము.

ప్రదీపుడు క్రీ॥ పూ॥ ఇరువదవ శతాబ్దమునందుండి నట్లును భారతయుద్ధము క్రీ॥ పూ॥ 1578వ సంవత్సరములో జరిగినట్లును ఈ క్రింది కారణములవలనఁ దెలియుచున్నది, చూడుడు. శ్రీమద్భాగవతము ద్వాదశ స్కంధములోఁ బ్రథమాధ్యాయము.

శ్లో॥ యోऽంత్యః పురంజయో నామ భవిష్యో బార్హద్రథః తస్యామాత్యస్తు శునకో హత్వా స్వామినమాత్మజం ప్రద్యోతసంజ్ఞం రాజానం కర్తా యత్పాలకస్సుతః... పంచ ప్రద్యోతనా ఇమే అష్టత్రింశోత్తరశతం 1138 భోక్ష్యంతి పృథివీం నృపాః శిశునాగస్తతో భావ్యః కాకవర్ణస్తు తత్సుతః... ... ... శిశునాగా దశైవైతే షష్ట్యుత్తరశతత్రయం (360) సమా భోక్ష్యంతి పృథివీం కురుశ్రేష్ఠ కలౌ నృపాః॥ మహానందిసుతో రాజన్ శూద్రాగర్భోద్భవో బలీ మహాపద్మపతిః కశ్చిన్నందః క్షత్రవినాశకృత్ ॥ ... ...తస్య చాష్టౌ భవిష్యంతి సుమాలి ప్రముఖాస్సుతాః య ఇమాం భోక్ష్యంతి మహీం రాజానశ్చ శతం సమాః ॥ నవనందాన్ ద్విజః కశ్చిత్ప్రపన్నానుద్ధరిష్యతి॥ తేషామభావే జగతీం మౌర్యా భోక్ష్యంతి వై కలౌ స ఏవ చంద్రగుప్తం వై ద్విజో రాజ్యేऽభిషేక్ష్యతి తత్సుతో వారిసారస్తు తతశ్చాశోకవర్ధనః॥ ... ...మౌర్యా హ్యేతే దశ నృపాః సప్తత్రింశచ్ఛతోత్తరం... ... ...

అనగా భాగవతద్వాదశస్కంధమునఁ జంద్రవంశమును వర్ణించుచు, పాండవవంశమున చేదిదేశాధీశుఁడైనట్టియు, భీష్మునికి సవతి తల్లియగు సత్యవతికి జనకతండ్రియగు సుపరిచరవసువునకుఁ జెప్పి పిమ్మట నతనికి బృహద్రథుఁడును నతనికి జరాసంధుఁడు నతనికి భారతరణమున స్వర్గస్థుఁడగు సహదేవుడు నతనికి మార్జాలి అని యిట్లు పురంజయుఁడను మగధవంశపు చివరివాని వఱకును జెప్పెను. ఆస్కంధమునందే కొన్ని శ్లోకములచేత పిమ్మటను బార్హద్రథభూపాలుర మగధదేశమును 1000 సం॥ రము యేలిరని కూడ నుడివెను. ఆపురంజయునికిఁ దరువాత జరిగిన చరిత్రమును ద్వాదశస్కంధములోని ప్రథమాధ్యాయములో భావికాలగతులను వ్రాయుచు, నిట్లు వ్రాసెను. పురంజయుని మంత్రియైన శునకుడు చంపి తనకుమారుడగు ప్రద్యోతుని రాజుగాఁ జేసెను. ఆవంశములో నైదుగురు 138 సం॥ రము ఏలిరి, పిమ్మట శిశునాగవంశజాలు పదిమంది 360 సం॥ ఏలిరని కూడ కలదు. (ఈ శిశునాగవంశజాలలో నైదవవాఁడగు బింబిసారుడను విధిసారుడు రాజ్యము నేలు నప్పుడే బుద్ధుడు రాజగృహమునకు వచ్చెనట.) ఈ శైశునాగులలోఁ గడపటివాఁడగు మహానందునకు శూద్రస్త్రీయందు మహాపద్మనందుఁ డుదయించెను. అతనికి సుమాలి మొదలగు నెనమండ్రు కొమరులుగలరు. ఆమహాపద్మనందుఁడును నతని కొమరు లెనమండ్రును 100 సం॥ రములు మగధదేశము నేలిరి. ఈనవనందులఁ జాణక్యుడను విప్రుఁడు చంద్రగుప్తుని చేతఁ జంపించుట, చంద్రగుప్త పట్టాభిషేకము మొదలగునవి, ముద్రారాక్షసము, హిందూదేశ కథాసంగ్రహము మొదలగువానిని చదివినవారి కందఱికిని విశదమే. చంద్రగుప్తునకు బిందుసారుడు అతనికి నశోకుఁ డనియు ॥ క్రీ॥ పూ॥ 323 లో చంద్రగుప్తరాజ్యప్రారంభమనియును, వేఱుగ వ్రాయవలయునా! కనుక మగధరాజ్యము స్థాపించిన బృహద్రథుఁడు మొదలుకొని యీవంశజాలు 1000 సం॥ రములును, ప్రద్యోతులు 138 సం॥ రములును, శైశునాగులు 360 సం॥ రములును, నవనందులు 100 సం॥ రములును క్రీస్తునకుఁబూర్వము నందరాజ్యాంతము అనగా చంద్రగుప్తరాజ్యప్రారంభము 323 సం॥ రములు నగుచున్నవి (1000+138+360+100+323=1921) క్రీ॥ పూర్వము మగధరాజ్యమును బృహద్రథుఁడు 1921 సం॥ రములో స్థాపించుట సత్యమైన సంగతి, బృహద్ర

ధుఁడా దేశము నేలుటకుఁ బూర్వము దేశము కీకటము పేరఁగలదై యనార్యులచే నేలఁబడుచుండెనని తోఁచుచున్నది. మగధదేశమును మొదట నేలుటకుఁ బ్రారంభించిన బృహద్రథుని సవతి చెల్లెలగు సత్యవతి మహాశంతనుని భార్యగనుకను, సత్యవతిపుట్టుకకుఁ బూర్వమే బృహద్రథుడు మగధరాజ్యమును స్థాపించెనుగనుక నతని యని కన్న పెద్దవాడుగా కనబడు బృహద్రథుఁడును ప్రదీపుడును సమకాలమునందుండుట సత్యమునకు దూరమైయుండదుగనుక ప్రదీపుఁడు క్రీ॥ పూ॥ ముప్పదవ శతాబ్దములోని వాఁడని వ్రాసితిని. మగధరాజ్యమార్యులయధికారము క్రిందకు క్రీ॥పూ॥ 1921 సం॥ రములో వచ్చినదనుట నిశ్చయము. నిన్న మొన్న మగధరాజ్యప్రారంభమని వ్రాయువ్రాతలెంత సత్యములో యోచింపుడు.

భారతయుద్ధకాలము.

ఇఁక భారతయుద్ధకాలమును గురించి యోచింతము. భాగవతద్వాదశస్కంధద్వితీయాధ్యాయములో నిట్లున్నది.— శ్లో॥ ఆరభ్య భవతో జన్మ యావన్నందాభిషేచనం। ఏతద్వర్షసహస్రం తు శతం పంచదశోత్తరం। సప్తర్షీణాం తు యౌ పూర్వౌ దృశ్యేతే ఉదితౌ దివి। తయోస్తు మధ్యే నక్షత్రం దృశ్యతే యత్సమం నిశి। తేనైవ ఋషయో యుక్తాస్తిష్ఠంత్యబ్దశతం నృణాం, తే త్వదీయే ద్విజాః కాలే అధునా చాశ్రితా మఘాః, యదా మఘాభ్యో యాస్యంతి పూర్వాషాఢాం మహర్షయః, తదా నందాత్ప్రభృత్యేష కలిర్వృద్ధిం గమిష్యతి॥ అనగా పరీక్షిత్తు మొదలు నందపట్టాభిషేకమువఱకును 1150 సం॥ రములనియును, పరీక్షిత్తుకాలమునందు మఘానక్షత్రము నందుండిన ఋషిమండలము నందునిరాజ్యప్రారంభమునందు పూర్వాషాఢను పొందినదనియు నది మొదలు కలియుగము యొక్క ప్రవృద్ధియనియు నున్నదిగనుక, పరీక్షిత్తు మొదలు నందపట్టాభిషేకము వఱకును 1150సం॥ రములును, నందుడునతని కుమారులును 100సం॥ రములును, నందరాజ్యాంతము క్రీ॥పూర్వము 323 సం॥ రములును, కూడగా 1150+100+323=1573 క్రీ॥పూ॥ భారతయుద్ధకాలము తేలుటయేకాక, భీష్మనిర్యాణము, పరీక్షిజ్జన్మ కూడ స్పష్టముగ తేలుచున్నది. దీనిచేతనే, కృష్ణనిర్యాణాదికము నస్పష్టముగాఁ దెలియును. పరీక్షిజ్జన్మ ॥ క్రీ ॥ పూ ॥ 1573 లో నయియున్నదిగనుక నంతకు ముందు, 4 మాసములలో జరిగిన భారతయుద్ధము కూడ నా సం॥ రములోనిదేయని వ్రాసినందున క్షమింప వేడుచున్నాను. ఈ భారతయుద్ధమును, గురించి శ్రీకృష్ణచరిత్రము వ్రాసిన కలకత్తానివాసియగు ధీరేంద్రనాథుగారును, ॥ క్రీ ॥ పూ ॥ 16 వ శతాబ్దమునందని యభిప్రాయపడియున్నారట. నా యభిప్రాయమును, దానిలో చేరినందున, సంతసించుచున్నాను. కాని, దీని విషయమై మతభేదములు కలవు. పూర్వాచారపరాయణులు లిప్పటికి, 5010 సం॥ రములక్రితమే భారతయుద్ధమైనదనియు, నవనాగరికులు ॥ క్రీ ॥ పూ ॥ 12 శతాబ్దమున భారతయుద్ధమైనదనియు, వ్రాయుచున్నారు. ఈ భ్రమలకుఁ గారణములు లేకపోలేదు. వీనినెల్ల నటుండనిచ్చి పూర్వాచారపరుల మాటలనుగురించి ముందుగా యోచింతము. వీరు, కలిప్రవేశము తోనే కృష్ణనిర్యాణమని యీ క్రింది శ్లోకములచేతను ధ్రువపఱుచున్నారు.

పూర్వాచార పరాయణుల యభిప్రాయము

శ్లో॥ విష్ణోర్భగవతో భానుః కృష్ణాఖ్యోసౌ దివంగతః తదావిశత్కలిర్లోకం, పాపే యద్రమతే జనః (౧) యావత్స పాదపద్మాభ్యాం స్పృశన్నాస్తే రమాపతిః తావత్కలిర్వై పృథివీం పరాక్రాంతుం నచాశకత్ (౨) యస్మిన్ కృష్ణో దివం యాతస్తస్మిన్నేవ తదాహని ప్రతిపన్నం కలియుగమితి ప్రాహుః పురావిదః (3) ఇట్టి మఱికొన్ని శ్లోకములచేతను కృష్ణనిర్యాణకాలమునందే కలియుగప్రవేశము ధ్రువము చేయుచున్నారు- కాని పైవానికి వ్యాఖ్యానము వ్రాయుచు శ్రీధరాచార్యులవారిట్లు ప్రతిపాదించిరి. 'నను శ్రీకృష్ణే పృథివ్యాం వర్తమానేపి సంధ్యాయాం కలిః ప్రవిష్ట ఏవాసీత్, సత్యం తథాపి తావత్ తస్య పరాక్రమో నాభవదిత్యాహ, యావదితి పరాక్రాంతుం అభిభవితుం,' అనగా ఎంత

మంత శ్రీకృష్ణుఁడు భూమిని తన పాదములచేతను దాఁకుచుండెనో అంతవఱకును, కలి పరాక్రమించ లేదని రెండవశ్లోక తాత్పర్యము గదా! 'ఓయి కృష్ణుఁడుండఁగనే సంధ్యారూపముగాఁ బ్రవేశించియున్నదికాదా' అని తనలోనే సందేహపడి సత్యముగాఁ బ్రవేశించియుండినను కృష్ణుఁ డుండుటచేతఁ బరాక్రమించును కనపరచలేదని నివారణ చేసికొనెను. ఈ కారణముచేతను కృష్ణ నిర్యాణమునకుఁ బూర్వమే కలిప్రవేశించుట స్పష్టము. దీని క్రిందిశ్లోకములు బలపఱచుచున్నవి.

శ్లో॥ యదాదేవర్షయస్సప్త మఘాసు విచరంతిహి,
తదాప్రవృత్తస్తుకలిర్ద్వాదశాబ్ద శతాత్మకః॥ (౧)
యదామఘాభ్యో యాస్యంతి పూర్వాషాఢాం మహర్షయః తదానందా త్ప్రభృత్యేవ కలిర్వృద్ధిం గమిష్యతి (౨) ఎప్పుడు సప్తర్షులు మఘానక్షత్రమునందు సంచరింతురో అప్పుడు పండ్రెండు వందల సం॥ రములుకలిగిన కలి పెద్ద వ్యాపారము కలదాయెను. ఎప్పుడు మఘానక్షత్రము నతిక్రమించి సప్తర్షులు పూర్వాషాఢా నక్షత్రమును పొందిరో నంద రాజ్యప్రారంభము కలిగిన యప్పటినుండి కలి యభివృద్ధిని పొందినదని తాత్పర్యము. పైకారణముచేతను కృష్ణుఁ డుండిన కాలము నకే 12 వందలేండ్లు కలిలో గతించినవని తాత్పర్యము. అట్లయినయెడల 1200+1573+1909=4682సం॥రములే యయి యిప్పటి కలియుగాబ్దములకు 328 సం॥రములు తక్కువ వచ్చినవని సందియము కలుగుచున్నది గాని వాస్తవ మిదియేకావచ్చును. 5010 లెక్క పొరపాటు వలననైనదేమో; దీనిని సవరించుటకు కాలోలును భాగవత వ్యాఖ్యాత యిట్లువ్రాసెను. 'ఆరభ్యభవతోజన్మ' అనుశ్లోకమునకు వ్యాఖ్యానమీకరముజూడుఁడు, "ఆరభ్యేతి వర్ష సహస్రం పంచశతోత్తరం శతం వేదితయాపి వివక్షయా అవాంతరసంఖ్యాయం॥ వస్తుతస్తు॥ పరీక్షిన్నందయోరంతరంవ్యాఖ్యాయమానవర్షాణాం సార్థం సహస్రం భవతి యతః పరీక్షిత్సమకాలం మాగధం మార్జారిమారభ్య రిపుంజయాంతాః వింశతిరాజానః సహస్రసంవత్సరాత్ భోక్ష్యంతీత్యుక్తం నవమస్కంధే యేబార్హద్రథభూపాలా భావ్యాస్సే సహస్రవత్సరమితి తతః పరంచ ప్రద్యోతనా అష్టత్రింశోత్తరశతం, శైశునాగాశ్చ, షష్ట్యుత్తరత్రయం, భోక్ష్యంతి పృథివీ మిత్యుక్తేనోత్తత్వాత్,' అని వ్రాసియున్నాఁడు. అనఁగా ఆరభ్యభవతోజన్మ అనశ్లోకమునందు పరీక్షిజ్జననము మొదలు నందపట్టాభిషేకమునకు 1150 సం॥రములని యున్నది. ఈ అవాంతర సంఖ్యయేమి అని తనలో సందేహపడి, ఇట్లు కలియుగాబ్దములు సరిపోవుటకుఁ గాలోలను సద్దుకొనెను. ఈశ్లోకమునందిట్లున్నదికాని వాస్తముచేతను పరీక్షి న్నందరాజుల మధ్యకాలము 1498 సం॥రము లట. కారణమేమనగా, నవమస్కంధమున "యేబార్హద్రథభూపాలా భావ్యస్సే సహస్రవత్సరం" అనుచోటను తాను బార్హద్రథ భూపాలాః అనగా జరాసంధుని మనుమడగు మార్జాలి మొదలు పురంజయుని వఱకును 1000 సంవత్సరములనియును, మార్జాలియును పరీక్షితును సమకాలీనులుగనుక పరీక్షితుని మొదలు పురంజయునికి 1000 సం॥రములలో ప్రద్యోతనపంచకము 138 సం॥రములును, శైశునాథ దశకము 360 సం॥రములును, కలిసిన 1498 వచ్చును గనుక నీ సంఖ్యను నిశ్చయించెనట. ఈ ప్రకారమయినను క్రీ॥పూ॥ 1931 సం॥రమున భారతయుద్ధమగుచున్నది. పైవానిలో నప్పుటికైన కలియుగాబ్దముల 1200 సం॥రములను క్రీస్తుశకాబ్దములను గలిపిన నిప్పటి కలియుగాబ్దములు వచ్చుచున్నవి చూడుడు. 1921+1200+1909=5030 ఇరువది వత్సరముల హెచ్చు వచ్చినందుకు క్షమింపుడు. ఇట్లు శ్రీధరాచార్యులవారి యభిప్రాయమయి యుండునుగాని భారతయుద్ధము మాత్రమిప్పటికి నైదువేల సంవత్సరములగుట సత్యాలబ్దము. శ్రీధరాచార్యులు "యేబార్హద్రథభూపాలాః" అన్నస్థలమునందుబృహద్రథుఁడు మొదలు వేయేండ్లని యర్థమిచ్చునట్లు వ్రాసిన 'ఆరభ్యభవతోజన్మ' అనశ్లోకము సరిగా సమన్వయించును. పరీక్షితునకు 7వ తరము వాఁడగు ప్రదీపునకు సమకాలీనుడయిన బృహద్రథునకును పరీక్షితునకును 348 ఏండ్లలేదా యుండుట సత్యమునకు దూరమయి యుండదు. బార్హద్రథా॥ అనుచోటను అపత్య సమాసమును చేయక బహువ్రీహిసమాసము చేసిన పైన చెప్పబడిన "ఆరభ్య"

దేశార్కాద్రథ' ఇత్యాది శ్లోకములు సమన్వయించుచున్నవి. ఇట్లే ద్వాదశాబ్ద శతాత్మకః అనుమాటను కూడ ద్వాదశాబ్దశతాత్మక 'ఇతిదివ్యైన మానేన' అని వ్రాయుటచేతను శ్రీధరాచార్య మతముగా నిదివరకు నమ్మకొనిన 5 వేల కలియుగాబ్దములకు భంగము కలిగినది. కృష్ణనిర్యాణ సమయమే నిజమయిన కలిప్రవేశమయిన యెడల క్రీ॥ పూ॥ 16 వ శతాబ్దమే కలిప్రారంభమని స్పష్టము. ఆయనవ్రాసినట్లు క్రీ॥ పూ॥ 1921 సంవత్సరములో భారతయుద్ధమయినను నిప్పటికి 3830 సం॥ములే కల్యాది యగుచున్నది 'ద్వాదశాబ్ద శతాత్మకః' అనుదానిని దానిపైనున్న శ్లోకములవలనే ప్రకృతానుసరణిగా మానుషాబ్దములుగానే పరిగణించి అప్పటికి 12 శతాబ్దములు కలిలో గతించినట్లు అర్థము చేయవలయునవియు నా తాత్పర్యము. అట్లైనను కల్యాది 4082 సం॥రములగు చున్నది- కలియుగము 12 వందల దివ్యాబ్దములుగాక, వేయి దివ్యాబ్దములే భాగవతాభిప్రాయమని యీ క్రిందశ్లోకములవలనఁ దెలియుచున్నది.

శ్లో॥ దివ్యాబ్దానాం సహస్రాంతే। చతుర్థేతు పునః కృతం। భవిష్యతి తదా నౄణాం మన ఆత్మప్రకాశకం॥

అని ద్వితీయాధ్యాయమునందే చెప్పియుండుటచేతను, 12 వందల దివ్యవత్సరములు కావని స్పష్టమగుచున్నది. చరిత్రాంశములను దాని సంగతిగా పరిశీలింపలేదని, శ్రీధరాచార్యులవారిని నిందించుటకంటెఁ బారమార్థిక జ్ఞానమును ప్రపంచమునకు వెదచల్లినందున కాయనకు కృతజ్ఞతాపూర్వక నమస్ప్రవందనముల నాచరించి నవీనులు చేయు భారతయుద్ధ కాలనిర్ణయమును విమర్శింతము.

నవీనుల యభిప్రాయము.

ఏతద్భారతయుద్ధమునుగూర్చి భారతముచేత నేకాలనిర్ణయము కావలెను. కాని తదితర గ్రంథసాహాయ్యమక్కఱలేదు. ఆ భారతమునైనను వ్యాఖ్యానమును బట్టిగాని మూలమునైనను బూర్వాపర సందర్భముగా గాని సమన్వయించుకొను యోచన కాని కలుగదు. కనుక (కే)క్లుప్తముగా దెలియజేయుటకు నాంగ్లేయ భాషాంతరీకరణ గ్రంథమే వ్యాసప్రోక్తము. ఆ యాంగ్లేయ భాషాంతరీకరణ మన్నను తలచు ప్రాంతీయదాయానభిజ్ఞాదగు నే పాశ్చాత్యునిచేతనో లేక తత్పదవృతుఁడగు నన్యదేశీయునిచేతనో వ్రాయఁబడుచుండును; కనుక 'పిత్రుప్రీతికరమగు గజచ్ఛాయాపర్వము' ఏనుగునీడను గాను, భారతమునందు యవనులు చేర్కొనఁబడిరిగాన, యవనుల గ్రీకులేయని యోచించి గ్రీకులును భారతయుద్ధములో నుండిరిగనుక భారతయుద్ధము క్రీ॥ పూ॥ రెండు శతాబ్దముల లోపలి కాలములోనే జరిగినదని భాషాంతరీకరణమును కూడచేయును. అట్టిభాషాంతర గ్రంథముల నాధారముగా చేర్పఱచుకొనిన సత్యాంశమెట్లు తెలియును? ఇందుచే నాంగ్లేయ గ్రంథముల నంటుకొని నాయభిప్రాయము కాదు, మన దేశ చరిత్రాంశములగు గ్రంథములను వ్రాయునప్పుడు మనసంస్కృత గ్రంథములనే ప్రధానముగాఁ బూర్వాపరసందర్భముగా చదివి వ్రాసిన నిజము తెలియగలదనియును, ఇప్పటికిని తెలియనప్పుడు, దేశాంతరభాషనే యుపయోగ పడునదనియును, నాయభిప్రాయము. ఈయభిప్రాయమున తప్పుండిన క్షమింపఁగోరుదను. నవీనులు కొందఱు భారతయుద్ధము క్రీ॥పూ॥ 12వ శతాబ్దమున నైనదని మాత్రమేకాక, క్రీ॥ పూ॥ 1194 సం॥రం అక్టోబరు 14 వ తేదిని యుద్ధ ప్రారంభమనియును, 1194 ది 31 అక్టోబరు తో యుద్ధ పరిసమాప్తియనియు, పుష్యమీ నక్షత్రములో యుద్ధప్రయాణమనియు, జ్యేష్ఠానక్షత్రములోకూడిన అమావాస్య యుద్ధప్రారంభమనియు, యుద్ధానంతరము 50 రోజుల కుత్తరాయణ ప్రవేశమనియు, నా మకర సంక్రమణ ప్రవేశము మాఘశుద్ధపంచమి యనియు, వేదాంగ జ్యోతిషము ప్రకారము లెక్కించి చెప్పిన, మాఘశుద్ధపంచమిలోని మకరసంక్రాంతి 12 వ శతాబ్దములో నైనదనియు వ్రాయుటయేకాక, ధృతరాష్ట్రుఁడు వానప్రస్థాశ్రమములో నుండినప్పుడు, వానిని చూడఁబోయినపాండవులతో నుత్తర సపుత్రికయై యుండుటయేకాక, ధృతరాష్ట్రునిజూచి పాండవులేవ్య సపుత్రకగానే యుత్తరయే ద్పుండున, అప్పుడు పరీక్షిత్తు పాలుత్రాగు పిల్లవాఁడైయుండెననియు, పాండవులు మహాప్రస్థానికము

నకు లోపుశప్రుడు పరీక్షిత్తుని, శుభద్రికను, కృపాచార్యునికిని, నప్పగించిపోయిరి గనుక, ఇప్పటివారివలె నప్పటివారికిని, రాజా 'మైవార్టి' 22 సం॥రములేయుని యోచించి, అప్పటికి మైవార్టి వదలనివాడు గనుకనే పరీక్షితునికి కృపాచార్యులను, సంరక్షకునిగా నియోగించి యుండురనియు భారతయుద్ధ మప్పటికి 21 సంవత్సరములగునని భావించి క్రీ॥పూ॥ 1173 సంవత్సరము కలియుగ ప్రారంభమనియు వ్రాయుచున్నారు. మరికొందరు, యుధిష్ఠిర శకాబ్దాః అనిపంచాంగములో వ్రాయుచున్నదికూడ, ఈ 1194 సం॥రములకు నిండు మించు పరిపోవుచున్నదని, ప్రబలప్రమాణముగ చూపుచున్నారు. మాఘ శుక్లరోజున మకర సంక్రమణమని లెక్క చెప్పువారికిక్రింది శ్లోకములు ప్రమాణములు. శ్లో॥ మాఘోఽయం సమను ప్రాప్తః మాసస్సౌమ్యో యుధిష్ఠిర, త్రిభాగశేషః పక్షోయం, శుక్లోభవితుమర్హతి॥ అను అనుశాసనిక పర్వములోనిదియును, శ్లో॥ పంచాశతంషట్చకురుప్రవీర శేషం దినానాంతవ జీవితస్య" అను శాంతిపర్వము 51 అధ్యాయములోని కృష్ణవాక్యములునై యున్నవి. ఇప్పటివారుచేయు నర్థమిట్లుండును, 'మాఘోయం, అనుదానికర్థము ఓధర్మరాజా సౌమ్యమైన మాఘమాసము సంప్రాప్తమైనది 3 భాగములను మిగులు (శుద్ధపంచమి మొదలు బహుళపంచమి వఱకును శుద్ధమని కొందరందురుగాన) గల శుక్లపక్షము వచ్చినది, అని తాత్పర్యము, మఱికొందరి మతములో, ఔత్తరేయులు, ప్రత్యశుద్ధపూర్ణిమ మొదలు, మాఘశుద్ధ పూర్ణిమవఱకును మాఘమాసమని చాంద్రస్పత్యమానముచే వాడుకొందురు. గనుక, గ్రంథకర్తయగు వ్యాసులును, భీష్ముడును, ఔత్తరేయులేగాన, 'త్రిభాగశేషః' అనగా మాసములో మూడవవంతు మిగిలిన శుక్లపక్షమనియును నర్థముచేసి మాఘశుద్ధ పంచమికా ఉత్తరాయణ ప్రవేశమనియును మనకు కాదే భీష్మనిర్యాణమనియును తెలుతురు. రెండవ శ్లోకతాత్పర్యము.--ఓభీష్మ! యేబదియారురోజులు (శరశయ్యమీద పడినది మొదలు) నీవు జీవింపగలవు అని కృష్ణుడుచెప్పెను. అనగా, భీష్ముడు ఉత్తరాయణము వచ్చువఱకు నుండునని మొదటనే చెప్పియున్నాడు. గనుక భీష్మయుద్ధము 10రోజులును, భీష్ముండు శరశయ్యయందు పడిన పిమ్మట 56 వ రోజు మాఘశుద్ధ పంచమియగు ననియు వారోజునసే మకరసంక్రమణ మగునదియు కృష్ణుడు పంచాంగమును చూచియే చెప్పియుండునని యోచించి మాఘశుద్ధ గ అనియర్థముచేసి దానినిబట్టి, గణితగణకోవిదులును బిరుదును వహించినట్టియు, నాసేతుహిమాచల దైవజ్ఞ శిరోభూషణమగు కాశీలోని సభాకరపండితులనెడు, తచ్ఛిష్యులై, దర్భంగమహారాజావారి యాస్థానపరీక్షులకు నాగి యూరాజశేఖరునిచే దైవజ్ఞచక్రవర్తియను బిరుదుంగొన్న తాండవకృష్ణమాచార్యులుగారికిని, పూర్తిగ నర్థముకాని వేదాంగ జ్యోతిషప్రకారము మాఘశుద్ధ గగల సంక్రాంతి క్రీ॥పూ॥ 1194 సం॥రము లో కలిగినదని వ్రాసిరి, కాని, యీశ్లోకములకు, పూర్వాపర సందర్భముగా నర్థమును చేసికొనినట్లు వ్రాయుటను కానరాదు. ఈశ్లోకములకు వ్యాఖ్యానుసారముగ నెట్లుండెనో చూతుము. హే యుధిష్ఠిర, సౌమ్యః, చాంద్రః, త్రిభాగశేషః, చతుర్భాగేషు, ప్రథమభాగో భుక్తః, త్రిభాగ ఏవ శేషః, అష్టమీర్యర్థిః, మాఘమాసః, సముపప్రాప్తః, అయంపక్షః, శుక్లః, భవితుం, స్వర్గారోహణం కర్తుం అర్హతి సమర్థోభవతి. అనగా, ఓధర్మరాజా, చాంద్రమానముచేతను వచ్చిన మాఘమాసములో మూడువంతులున్నవి. (అనగా అష్టమితిథి యున్నమాట) ఇది శుక్లపక్షము, ఇప్పుడునేను, స్వర్గమును పొందుటకు తగిన సమయము, అనిసరియగు నర్థము. దీనిచేతను మాఘశుద్ధపంచమికాక మాఘశుద్ధఅష్టమియని స్పష్టమగుచుండలేదా? మనము భీష్మపంచకవ్రతమును చేయునది ప్రతి సం॥రం మాఘశుద్ధ అష్టమి మొదలుకొనియే చేయుచున్నాము. పంచాంగములను చూడుడు. మాఘశుద్ధఅష్టమినాడు, భీష్మాష్టమి అనితప్పక యుండును. దీని నిట్లుంచి రెండవ శ్లోకమునకు నర్థమును విచారింతము. ఇది'పంచాశతం షట్చ, అనునదియై యున్నది. దీని యర్థమును వ్యాఖ్యాతృ ప్రాయముగా చూతము, పంచ, అధికం,

షట్, చ, ఇతి భేదః, పంచ పంచావృత్తాని షట్, త్రింశదిత్యర్థః అహతంత తావద్ధి, తతతుల్య మిత్యర్థః, అనగా అయిదు ఆవృత్తులుగల ఆరుసంఖ్యగల రోజులు, నూరు సం॥ రములంత కష్టము గానీకుండునని యర్థము. అట్లైన 5 × 6 =30 రోజులు. కృష్ణుడు భీష్మునితో మాటలాడునప్పటికి మాఘశుద్ధ అష్టమియుండెను, కృష్ణుడు చెప్పిన రోజే మగునని వ్యాఖ్యాతలెంచి యిట్లు వ్రాయుచున్నారు. వ్యా॥ భీష్మస్యశరతల్పాదనంతరం అష్టాదశాని యుద్ధం । తతః దుర్యోధనస్యాగ్రావంయాయు ర్వోప్లష్టాద శదినాని తేనసహ పాండవానామపి తావంతి దినానిగతాని పంచవింశేసర్వేషాం శ్రాద్ధదానం షడ్వింశే పురప్రవేశః సప్తవింశే రాజ్యాభిషేకః అష్టావింశే పరిస్కృతి సాంత్వనం అభ్యుదయకదానంచ ఊనత్రింశే భీష్మ ప్రత్యాగమనం॥ అనగా భీష్ముడు శరతల్పమును పొందినపిమ్మట 8 రోజులు యుద్ధము. తరువాతను 16 రోజులు, ధృతరాష్ట్రునకు వైశ్యస్త్రీయందు పుట్టిన యుయుత్సునకు దుర్యోధన మృతవార్తాచను అప్పటికి 24 రోజులైనవి. అంతవరకును పాండవులును కురుక్షేత్రమునందేయుండిరి. 25 వ రోజున అందరికిని శ్రాద్ధదానము. 26వరోజున పురప్రవేశము; 27వ రోజున ధర్మరాజ పట్టాభిషేకము. 28వరోజున యుద్ధమృతులగు వారి బంధువుల నోదార్చుట, మంత్రుల నేర్పరుచుట, జనసామాన్యమునకు మంచివాగ్దానములను చేయుట, అభ్యుదయకదానము మొదలగునవి. 29వ రోజున భీష్మునిచూచుటకు వచ్చెను గనుక నాటికి 30 రోజులు భీష్మ నిర్యాణమున్నదని స్పష్టము. 28+30=58 గనుక దీనిచే యీ క్రిందిశ్లోకము భీష్ముడు శరశయ్యయందు 58 రోజులుండెనట్లు చెప్పుచున్నది. చూడుడు, శ్లో॥ అష్టపంచాశతంరాత్ర్యః శయానస్యాద్య మేగతాః । శరేషు నిశితాగ్రేషు యథావర్ష శతంతథా॥ అనగా 58 రోజులు నిశితాగ్రములైన బాణములయందు నూరు సం॥ రములుండినట్లుంటిని అనియున్నది. ఈకారణముల చేతను భీష్ముడు శరములయందున్న 58 రోజులతో యుద్ధమును చేసిన 10 కలపగా 68 రోజులు యుద్ధప్రారంభమునుంచి జరుగుచున్నవి; గనుక యుద్ధప్రారంభమైన అమావాస్య కార్తీక బ 30 నిర్ధారితముగా నగుచున్నది. అట్లయిన కార్తిక బ 30 మొదలు 18 రోజులకు యుద్ధమైనపిమ్మట 50యవ రోజగు మాఘ శుద్ధ అష్టమి మకరసంక్రాంతి కావలెనుగాని మాఘశుద్ధ పంచమి యెట్లగునో చదువరులే యోచించుకొందురుగాక. ఇది యునుగాక కార్తిక బ 30 నాడుయుద్ధమనియు నాడు జ్యేష్ఠా నక్షత్రమనియు క్రీ॥ పూ॥ 12వ శతాబ్ద భారత యుద్ధ వాదులే చెప్పుచున్నారు గదా. అట్లైన సూర్యుండే రాశి యందుండునో కొంచెమిలాగించితము. అమావాస్య యందే నక్షత్రమునునో యా నక్షత్రమునందు సూర్య చంద్రులు తప్పకయుందురు, అట్టి న్యాయప్రకారము జ్యేష్ఠానక్షత్రమునందుండిన సూర్యుడు పుష్యశుద్ధపూర్ణిమా ప్రాంతమున నే యుత్తరాయణమును ప్రవేశించును గాని 20 రోజులు దాటి ప్రవేశించడు. వాదముకొరకు అనూరాధలో సూర్యుడుండునని మన మొప్పుకొనినను పుష్య బ॥అమావాస్యలోపుగానే యుత్తరాయణ ప్రవేశమగునని స్వల్పముగా వాలోచించినను తెలియగలదు. అట్టిదానిని యాలోచించక మాఘశుద్ధ పంచమి యని వాదుకొనుట పొరపాటు, పైశ్లోకముల కెట్టివిధముగానైనను మాఘమాసములో నుత్తరాయణమని యర్థమువచ్చిన యెడల నది తప్పక సప్తమియగును. కారణమేమనగా రథసప్తమిలోగాని పూర్తిగ రవి యుత్తరాయణ ప్రవేశము కాదని కొందరు విద్వాంసుల యభిప్రాయము. అందుచేతనే రథసప్తమితో సూర్యరథములు తిరుగునని ప్రామాణికముగా చెప్పుకొనెదరు. అందుచే యుద్ధానంతరము 60 రోజులకు నుత్తరాయణ ప్రవేశమని భారతములో నుండు టంతియేకాని మాఘశుద్ధ పంచమి యుత్తరాయణ ప్రవేశమని సుతరాము లేదు. సూర్యుడుత్తరాయణమును పొందెననగా రథసప్తమివచ్చినదని యర్థమును చేసిన సుసంగత మగునని నాయభిప్రాయము. అప్పటినాడు మకరసంక్రమణములో నుత్తరాయణ ప్రవేశము గాక సూర్యజయంతియగు రథసప్తమిలో నుత్తరాయణ ప్రవేశముగాను తలచుచుండినట్లు తోచుచున్నది. దీని నిటుండనిచ్చి యుధిష్ఠిర శకాబ్దముల చేతను కాలనిర్ణయము చేయుట నాలోచింతము.

ఇదియును పూర్వపక్షమనుచున్నది. కారణమేమనగా యుధిష్ఠిరశకమును గాని కాలనిర్ణయమును చేయు వారలు తమ వేళమున్ ప్రామాణికము కాని పంచాంగములతో సూచించియుండిరి. అంతకుపూర్వపు పంచాంగములను గాని తమనాటి పంచాంగములను గాని చూచి వ్రాసి వ్రాయరు. యుధిష్ఠిరశకము కలియుగాది శకములకంటెను పూర్వపు శకమునవలెను చెప్పుచున్నదని నాకు భ్రమము పోయినది. యుధిష్ఠిర శకము నాటిచూచిన సంవత్సరము నకు చేయుచు కేవలము తెలుపు మన మనుమలవారును మాత్రమేగాక పూర్వము పండితులవారును అట్లే యున్నది. అది ఏలనగా. కలగను అందుచే చేసిన యుధిష్ఠిర కాలనిర్ణయము చేయువారు అవిచ్ఛిన్నముగా సిద్ధాంతములను పరిశీలించిన అట్లు వ్రాయుటను. యుధిష్ఠిర శకములోను విక్రమార్క శకములందును గల శాలివాహనశకములను కూడిన కలియుగాబ్దములు ఇచ్చియున్నవి. కలియుగాబ్దములను గుణించి యోజించినచో యుధిష్ఠిర శకాబ్దములు తేలును. 20 శతాబ్దములు క్రీస్తు పూర్వమునుండి వృధ ముగా చెప్పగలను. ఇదియునుగాక 12 శతాబ్దాంతమున భారతయుద్ధానంతరము 20 సంవత్సరములకు శ్రీకృష్ణనిర్యాణ మును కలియుగప్రవేశము అని యోచించి క్రీ॥ పూ॥ 1173 లో కలిప్రవేశమని వ్రాయుట భారతయుద్ధము 12 శతాబ్దములనే కావచ్చును అనుట్లునిలుచును? భారత యుద్ధ మెప్పుడైనను యుద్ధానంతరము 20 సం॥రములకే కలిప్రవేశము పొందుట చేయవలెనని విధా యకముగా చెప్పగలను. భారతములోని స్త్రీపర్వము మౌసలపర్వమును యుద్ధానంతరము 36 సం॥రం కృష్ణ నిర్యాణము దంతావిధమును చెప్పకొట్టివారుండు నుండ దానిని పరిశీలించి చూచుటకు కారణమేమి తెలి యదు. అట్లే ఆశ్రమవాసపర్వముకూడ యుద్ధానంత రము 15 సంవత్సరములు ధృతరాష్ట్రుడు పాండవులతో నుండెననియును పిమ్మట 3 సంవత్సరములు వానప్రస్థాశ్రమ మునందుండి మృతినొందెననియును, శ్లోకములు చూపుచుండు చుండెడ మనవారికి అర్థము ధ్యానలో 15 సంవత్సర మూ డు సంవత్సరములే ధృతరాష్ట్రుని ప్రీతిగా పరిపాలన సంతోషకరము. అత్త్ర పద్ధతిప్రకారం చేసెదనని వ్రాసి కర్తృత్వ. అని మన మను కొందరు మనకొంత కాలమునకు ధర్మరాజు పాండవులును అతనితో వనవాసపర్వములో, సహదేవుడు వనమునకు పోయి వనగతి కుంతి గాంధారులను చూచుటకేగను. కుంతి తాను వానప్రస్థాశ్రమము స్వీకరించినది, సహదేవుని ధర్మరాజునకు అప్పగించి ఇతరుని ఆశ్రమమునకు పోయినది అని చెప్పుటకు చేసెను, సహదేవుడు అప్పటికి పాండవుల వలన యువకుడు కలవాడని వ్రాయబడెను. పాండవు లయుద్ధ ప్రస్థానము సమయమున సహదేవుడు 36 సం॥ రములు ప్రాయము గల పరిపక్వుడు కృపాచార్యునకు అప్పగించినా అప్పగించుట సహదేవుని అప్పగించుటయును, 70 సం॥ రములు యువకుడగు సహదేవుని, కుంతి. ధర్మరాజునకు అప్పగించుట పంచేంద్రియములు కొనియాడుచుండు ను గాక. నేను వ్రాసిన భారతయుద్ధ కాలనిర్ణయము భాగవత మూల గ్రంథము ననుసరించియున్నగాని కాక ల్పితమేమియును లేదు. భాగవతము, వ్యాస ప్రోక్త ము కాదు. దేవగిరిరాజగు రామదేవుని కాలములో దే యుండెను కొందరభావించిన, అనిర్ణయుండైన తప్ప కాదిగాక రామదేవ మహారాజు దివుడు పండితుడైన వో పదేవుడు వ్రాసెను, వోపదేవుడనియును నెంచు. భాగవత మన లేని భాగవతము, రామదేవుని కాలములో పుట్టె నని కొందరందురు. ఆకారము విచారించిన చదువరు లే తెలిసికొందురుగాక. భాగవతములో చేయబడిన ప్రకా రమే విష్ణుపురాణము వలెను, భారతయుద్ధకాలనిర్ణ యము మున్నదిగాన, గ్రంథవిస్తరభీతిచే వాక్యములను వ్రాయుటకు క్షమించవలెను. ఆంగ్లేయులగు కొందరు ప్రింసెప్ వంటివారు క్రీ॥ పూ॥ 16 శతాబ్దమున భారత యుద్ధమైనట్లు వ్రాసిరి అదే స్థాపించు చేయుచున్నారు.